క్లుప్తంగా

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఆత్రేయ జయంతి, స్వర మాధురి కల్చరల్ యూనిట్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో సీనియర్ గాయకులు మధుర గీతాలను ఆలపిస్తారని చెప్పారు. కళాకారులు, కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తీన్మార్ మల్లన్నకు మద్దతు

ఖమ్మం సహకారనగర్: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు, కొమ్మినేని అనిల్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం మేరకు తాము మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.

'త్రివేణి' విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మం సహకారనగర్: ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అభినందించారు. శనివారం కలెక్టరేట్‌లో త్రివేణి విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవగా ఆయన అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డీఈఓ సోమశేఖర శర్మ సైతం విద్యార్థులను అభినందించగా.. త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు కాట్రగడ్డ మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కృష్ణయ్య

నేలకొండపల్లి: మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. మండలంలోని రాజేశ్వరపురం ఫ్యాక్టరీలో ఉద్యోగులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాక తలసేమియా బాధితుల కోసం ఉద్యోగులు రక్తదానం చేశారు.తొలుత బర్త్‌డే కేక్‌ను కృష్ణయ్య కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై.కోటయ్య, ఫైనాన్స్ జీఎం ఎస్.వెంకటేశ్వర్లు, మేనేజర్ హెచ్‌ఆర్ ఎం.నరేష్‌లతో పాటు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బాపూ
వినోద	టిల్లు2
సాయిరాం	ప్రసన్న వదనం
ఆదిత్య	శబరి
శ్రీనివాస	ఆ.. ఒక్కటీ అడక్కు

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	2
పచ్చిమిర్చి	54		10
కాకర	46	చుక్కకూర	2
బీర	46		10
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	96	గోంగూర	2
గోరుచిక్కుడు	36		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

వారానికి రూ.100 వసూల్..!

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో అక్రమార్కులు అందినకాడికి దండుకుంటున్నారు. ఈ క్రమంలో కూలీల పొట్టకొట్టేందుకు సైతం వెనుకాడడం లేదు. వలసల నివారణే ధ్యేయంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని అవినీతికి కేరాఫ్‌గా మార్చేశారు. క్షేత్ర స్థాయి నుంచి పైస్థాయి వరకు ఎక్కడికక్కడ దోపిడీయే లక్ష్యంగా పని చేస్తుండడంతో ఈ పథకం లక్ష్యం నీరుగారిపోతుంది.కూలీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు అడుగడుగున అవినీతికి పాల్పడుతున్నారు.



కొమ్మినేపల్లి చింతల చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు

అవినీతికి కేరాఫ్‌గా 'ఉపాధి'

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఈజీఎస్ సిబ్బంది
- ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు చేతివాటం
- వారానికి సుమారు రూ.5 లక్షల మేర వసూళ్లు?
- కూలీల పొట్ట కొడుతున్న అక్రమార్కులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- నీరుగారుతున్న 'ఉపాధి' లక్ష్యం

కామేపల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలందరికీ 100 రోజుల పని దినాలను కల్పించాలని లక్ష్యంతో అమలవుతున్న ఈ పథకం ఆచరణలో మాత్రం అనుకున్న ఫలితాన్విడం లేదని ఆరోపణలున్నాయి. కూలీలకు పనికి తగిన వేతనం ఇవ్వాలని పనిలో పారదర్శకత పాటించాలని ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్న కూలీలకు మాత్రం అన్యాయమే జరుగుతుంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈజీఎస్ సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.

6 వేల మంది కూలీలు..

మండలంలోని అన్ని గ్రామాల్లో సుమారుగా ప్రతి రోజు 5వేల నుంచి 6 వేల మంది కూలీలు ఉపాధి హామీ పనికి హాజరవుతున్నట్లు ఈజీఎస్ అధికారులు చెబుతున్నారు. ఇలా అయితే ప్రతీ కూలీ నుంచి వారానికి రూ.100 చొప్పున సుమారుగా రూ.5లక్షల నుంచి రూ.6 లక్షల మేర వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నవి. ఇంత జరుగుతున్నా సంబంధింత అధికారులైన ఎంపీడీఓ, ఈజీఎస్ ఏపీఓకు తమ దృష్టికి రాలేదు అనడం పలు అనుమానాలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారులు కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఎంత పని చేస్తే ఎంత నగదు వస్తుందో చెప్పడంలో విఫలమయ్యారని తెలుస్తోంది. దీంతో ఈజీఎస్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పాటు మేట్లను మధ్యవర్తులుగా పెట్టి ఈ వసూల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఎంపీడీఓను సాక్షి వివరణ అడగగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దన్నారు.

ప్రతీ కూలీ నుంచి..

కామేపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ప్రతి కూలీ నుంచి వారానికి రూ.100 చొప్పున ఫీల్డ్ అసిస్టెంట్, మేట్ల్ వసూలు చేస్తున్నారు. పనికి హాజరైన కూలీలకు కొలతల ప్రకారం వారికి నగదు చెల్లించాల్సి ఉంది కానీ అందుకు భిన్నంగా ఈజీఎస్ సిబ్బంది పని చేస్తున్నారు. పనికి హాజరైన కూలీకి పనితో సంబంధం లేకుండా రోజుకు రూ.300 నగదు పడేలా చూస్తామని అందుకు వారానికి ప్రతి కూలీ రూ.100 ఇవ్వాలని చెప్పడంతో కూలీలు ఆశతో పని చేసిన వారం రోజులకు గానూ రూ.100 చొప్పున ముందుగానే మేట్‌కు అందిస్తున్నారు. దీంతో మేట్ తాను తీసుకోవాల్సిన వాటా సొమ్మును తీసుకుని మిగతా సొమ్మును ఫీల్డ్ అసిస్టెంట్‌కు అప్పగిస్తాడు. అతని వాటాను తీసుకుని మిగతా సొమ్మును ఎవరికి ఎంత ఇవ్వాలో అంత పంపకాలు చేపడుతున్నారని కూలీలు ఆరోపిస్తున్నారు. వారానికి రూ.100 ఇవ్వకుంటే తక్కువ నగదు వస్తుందని చెప్పడంతో కూలీలు కూడా అడిగినంత ఇచ్చేస్తున్నారు.

బాండ్ల నగదు చెల్లించాలని నిరసన



నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఉద్యోగులకు 2013 పీఆర్‌సీ 50 శాతం బాండ్ల నగదు బకాయిలను తక్షణమే చెల్లించాలని టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యాన డిపో గేటు ఎదుట నిరసన తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ఏప్రిల్ జీతాలతో బకాయిలను తక్షణమే చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు దేశబోయిన జగన్నాథం, బేతంపూడి బుచ్చిబాబు, డిపో కోశాధికారి దామల లాజర్, నాగమణి, రమాదేవి, పుష్పావతి, రత్నకుమారి, జ్యోతి, సునీల్, జి.ఆర్‌సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ నిరసన కార్యక్రమానికి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో అధ్యక్షులు పీఎస్‌రావు, శోభారాణిలు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంతరావు

కామేపల్లి: వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హన్మంతరావు అన్నారు. శనివారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల జీవితాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగులు నింపలేక విఫలమయ్యాయని, రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో ఉన్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో ఉన్న కోట్లాది వ్యవసాయ కార్మికులకు ఎలాంటి జీవన భృతి కల్పించని ప్రభుత్వాలను గద్దె దించేందుకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు కూరాకుల నరసయ్య, కార్యదర్శి కేలోత్ పాపారావు, చల్ల రాజు, శంకర్, ఎర్రయ్య, సీతారాములు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కూడళ్లలో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యాన నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న సిగ్నల్ పాయింట్లలో నీడ కోసం గ్రీన్ షేడ్ నెట్‌లను ఏర్పాటు చేయాలని పీవైఎల్ నాయకులు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ, కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు ఎన్‌వీ రాకేష్ మాట్లాడుతూ.. కూడళ్లలో సిగ్నల్స్ పడిన సమయాన ఎండలో వాహనాలను నిలిపి వేచి ఉంటున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే బల్లేపల్లి సెంటర్‌లో సిగ్నల్ పాయింట్‌ను ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించాలని పేర్కొన్నారు. జనసంచారం ఎక్కువగా ఉన్న చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయించాలని, తద్వారా ఎండ తీవ్రత నుంచి కొంత ఉపశమం కలిగించినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మంద సురేష్, జక్కుల భరత్, మక్కా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్

ఖమ్మంమయూరిసెంటర్: పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులకు హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించారని కేఎంసీ కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శనివారం నగరంలో హోం ఓటింగ్‌ను, కేఎంసీలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకొని ఓటు వచ్చిన వారంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేఎంసీలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

పూర్తయిన 'ఇంటి వద్దకే పోలింగ్'



నేలకొండపల్లిలో ఓటు వేస్తున్న వృద్ధురాలు

నేలకొండపల్లి/కామేపల్లి: ఇంటి వద్దకే పోలింగ్ కార్యక్రమం రెండో రోజు శనివారం పూర్తయింది. ఈ నేపథ్యాన నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం 79 మందికి గాను 76 మంది తమ ఓటును వినియోగించుకున్నట్లు మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి ఎం.యర్రయ్య, డీటీ ఇమ్రాన్ తెలిపారు. కాగా, బైరవునిపల్లిలో ఒకరు మృతి చెందగా, గువ్వలగూడెంలో ఇద్దరు ఆస్పత్రిలో ఉండడంతో ఓటు వేయలేకపోయారు. అలాగే, కామేపల్లి మండల వ్యాప్తంగా 36 మంది ఓటర్లకు గాను 32 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, అందులో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మరో ముగ్గురు మృతి చెందారని తహసీల్దార్ సుధాకర్ తెలిపారు.

కుల సంక్షేమం, సమాజ అభివృద్ధే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్ చౌదరి

ఖమ్మంమయూరిసెంటర్: కమ్మ కులస్తుల సంక్షేమం, సమాజ అభివృద్ధే ధ్యేయంగా కమ్మ మహాజన సంఘం పని చేస్తుందని కమ్మ మహాజన సంఘం సంయుక్త కార్యదర్శి మందటి నరేష్ చౌదరి, ఈసీ మెంబర్లు నల్లమల రంజిత్‌చౌదరి, నున్నా నవీన్‌చౌదరిలు పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని ఓ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కమ్మ మహాజన సంఘం పేరుతో అధ్యక్షుడు ఎర్నేని రామారావు ఒక రాజకీయ పార్టీ అభ్యర్థికి సంఘం మద్దతు ఇస్తుందని చేసిన ప్రకటనను సంఘం తరఫున ఖండిస్తున్నట్లు తెలిపారు. సంఘం ఏ ఒక్క రాజకీయ పార్టీకి, రాజకీయ నాయకులకు వతాసు పలకదన్నారు. కమ్మ వారు ఎల్లప్పుడు సమాజ శ్రేయస్సును కోరుకుంటారని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాళ్లూరి శ్రీనివాసరావు, వక్కతం వంశీ, కుర్రా శేఖర్, నల్లమోతు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు గ్రీన్ సిగ్నల్!

నేడు అధికారుల సమక్షంలో చేపల వేట

నేలకొండపల్లి: మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యుల మధ్య వివాదంతో అధికారుల సమక్షాన చేపల వేటకు జిల్లా అధికారులు అనుమతి ఇచ్చారు. మండలంలోని బైరవునిపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుల మధ్య నెల కొన్న వివాదంతో ఇప్పటికే చెరువులో టన్ను చేపలు మృత్యువాత పడ్డాయి. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తాజాగా 32 మంది ఇరువర్గాల సభ్యులపై స్థానిక పోలీసులు బైండోవర్ కేసులు కూడా నమోదు చేశారు. మత్స్యశాఖ అధికారులు రెండు వర్గాల సభ్యులతో సమావేశమై చర్చించగా.. ఓ వర్గం తాము చేపల వేట చేయలేమని లిఖితపూర్వకంగా అందించారు. దీంతో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయస్వామి శాఖ అధికారులు సమక్షంలో రెండో వర్గానికి చేపల వేట సాగించేందుకు అనుమతి ఇచ్చారు. ఆదివారం చెరువులో చేపల వేట సాగించనున్నారు. ఈ నేపథ్యాన చేపల వేట సమయంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఏ పార్టీకి చెందిన నాయకులు చెరువు కట్ట వద్దకు రావొద్దని సూచించారు. కాగా, చేపల వేట విజయవంతంగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు కావాలని నేలకొండపల్లి స్టేషన్ హౌజ్ అధికారికి మత్స్యశాఖ అధికారులు కోరారు. గ్రామంలోని చెరువులో చేపలు పడుతుండగా.. గ్రామస్తులకు తక్కువ రేటుకు చేపలు ఇవ్వాలని కోరుతున్నారు.

ఎన్‌టీఆర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి..

ఖమ్మం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు



ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల ప్రచారంలో నామా, పువ్వాడ, తదితరులు

ఖమ్మంఅర్బన్: ఎన్‌టీఆర్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు తనకు మద్దతు ఇవ్వాలని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కోరారు. శనివారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాక మాట్లాడారు. అనంతరం టీడీపీ ఆధ్వర్యాన చేపట్టిన ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనే సంతకాల సేకరణలో పాల్గొని తాను కోరుతున్నట్లు పోస్టుకార్డు రాశారు. ఈ నేపథ్యాన పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఉపాధ్యక్షులు తేల చెన్నయ్య, కొండబాల కర్నాకర్, ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డేం విజయ్‌లతో పాటు గుత్తా సీతయ్య, నాగెండ్ల మురళి, నల్లమల రంజిత్, మందపల్లి రజిని, మేకల సత్యవతి తదితరులు నామాకు స్వాగతం పలికారు.

నామా గెలుపునకు విస్తృత ప్రచారం..

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/తిరుమలాయపాలెం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. శనివారం నగరంలో నామా నాగేశ్వరరావు, అజయ్‌కుమార్‌లు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతేకాక నామా గెలుపును కాంక్షిస్తూ.. నగరంలోని 3వ డివిజన్ బల్లేపల్లి, 5వ డివిజన్ బొడ్డురాయి సెంటర్, ఎస్సీ కాలనీ కార్పొరేటర్‌లు, డివిజన్ నాయకులతో కలిసి పువ్వాడ ప్రచారం నిర్వహించారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఉపాధి కూలీలను నామాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడలు వంచి ఇచ్చిన హామీలు నేరవేర్చుకోవాలి అంటే కారు గుర్తుపై ఓటు వేసి నామాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కొనకంచి ప్రసాద్, బచ్చు విజయ్‌కుమార్, శ్రీరాములు, తాళ్లూరి జీవన్‌కుమార్, బాషబోయిన వీరన్న, ఆర్మీ రవి, కొండబాల వెంకటేశ్వర్లు, గంటా నిర్మలకృష్ణ, బండ్ల విజయ, తదితరులు పాల్గొన్నారు.

దేశ క్షేమం కోసం బీజేపీని ఓడించాలి..

ఖమ్మం మామిళ్లగూడెం: దేశ క్షేమం కోసం బీజేపీని ఓడించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు నల్లమోతు తిరుమలరావు అన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన పార్లమెంట్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా బీజేపీ దేశాన్ని తెగనమ్మడం తప్ప చేసిందేమి లేదన్నారు. అభివృద్ధి చేయక పోగా అభివృద్ధి చేసి చూపిన కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ లాంటి ముఖ్యమంత్రులను తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో పెట్టారని మండిపడ్డారు.

మద్దతు పలకండి..

బీఆర్‌ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు పలకాలని నామా నాగేశ్వరావు కోరారు. శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజ్రీవాల్‌పై అక్రమకేసులు పెట్టడం అన్యాయమని, విలువలు కట్టుబడి ఉండే అభ్యర్థిగా ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు తమకు ఓటు వేసి గెలిపించాలి కోరారు. అనంతరం నామాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం




57వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న వినీలారావు, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు సతీమణి వినీలరావు అన్నారు. శనివారం తన భర్త తాండ్ర విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలోని 57వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఖమ్మం అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి తాండ్రను గెలిపించాలని కోరారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భద్రం, యుగంధర్ నాయుడు, ఉపేందర్, పద్మ, విజయరెడ్డి, విజయ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ జిల్లా నాయకుడు రుద్రప్రదీప్ ఆధ్వర్యాన 24వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. బీజేపీ నాయకులు డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు, మోతుకూరి నారాయణరావు, అల్లిక అంజయ్య, పిల్లలమర్రి వెంకట్, కమతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కులమతాల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

కామేపల్లి: మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని పింజరమడుగు గ్రామంలో నిర్వహించిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ కులమతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతోందని ఆరోపించారు. మతాన్ని, రామున్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్న బీజేపీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వెల్లడించారు. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి, మత రాజ్యాన్ని తీసుకురావడానికి యత్నిస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపునకు ప్రతీ సీపీఎం కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం, అంబటి శ్రీనివాసరెడ్డి, కిన్నెర రామచంద్రయ్య, కృష్ణమూర్తి, ఉప్పతల వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, నరాటి నాగేశ్వరరావు, ఉప్పర సూర్యనారాయణ, వినుకొండ నాగేశ్వరరావు, సకినాల శ్రీనివాస్, బాదావత్ శ్రీనివాస్, అడపా రామనాథం తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే మెడికల్ క్యాంపు...

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేట్ ఆస్పత్రల్లో వైద్యం చేయించుకోలేని పేదల కోసం ప్రతీ నెల మొదటి శనివారం సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యాన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మంలోని మంచికంటి భవనంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్, కంటి, మూత్రపిండాలు, ఇతర రక్త పరీక్షలు చేసి వైద్యుల సూచనల మేరకు నెలకు సరిపడా మందులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదవారికి వైద్యం భారం కాకూడదనే ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వాలు కూడా ప్రజలకు ఉచిత వైద్యం అందేలా చూడాలన్నారు. ఈనేపథ్యాన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం మద్దతుతో తాను ఖమ్మం అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని, తనను గెలిపించాలని కోరారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వైద్య శిబిరానికి వచ్చిన వారికి పిల్లలమర్రి ముక్తేశ్వరరావు వర్ధంతి సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్, ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్, సి.భారవి, రావిళ్ల రంజిత్, నాయకులు వై.శ్రీనివాసరావు, పి.ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.